జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 12 | మే | 2026 ◆ పేజీలు : 6

## జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎన్యూమరేట్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జనగణన ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలి
- సెన్సస్–2027 విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి
- కొణిజర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో...




# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- రాబోయే 15 రోజుల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి
- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి
- ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ

మిగతా 2 లో...

## గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీని గుర్తించండి

- మంత్రి పొంగులేటి కి సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి
- అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తాం
- సొసైటీలన్నీ ఏకతాటిపైకి రావాలన్న మంత్రి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయింపులో తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ని గుర్తించాలని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సొసైటి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నివాస స్థలాలు,గృహ వసతి కల్పించేందుకు 2008 లో తమ ఏర్పడిందని, ఈ సొసైటీలో గడిచిన 17 సంవత్సరాలలో నాలుగు దఫాలుగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో హైదరాబాద్ జిల్లాతో సహా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ మున్సిపాలిటీలలో వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పని దాదాపు వెయ్యి మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ తమ సొసైటీని ప్రభుత్వం పరిగణలోకి

మిగతా 2 లో...

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ

మిగతా 2 లో...

# మొక్కజొన్న ఎగుమతికి లారీల కొరత

- లారీల కొరతతో రైతుల తీవ్ర ఇబ్బందులు
- 15 రోజులుగా నిలిచిపోయిన బస్తాలు
- వాతావరణ భయంతో రైతుల ఉక్కిరి బిక్కిరి
- రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా.?
- రైతులపై అధికారులు కనికరం చూపట్లేదు.?
- ఆవేదనతో మాట్లాడుతున్న రైతులు
- ఇకనైనా అధికారులు స్పందించి లారీలను పంపించండి
- కోరుతున్న మండల రైతాంగం

**బోనకల్, మే 11 (ప్రజా జ్యోతి):** మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కాంట వేసిన మొక్కజొన్న బస్తాలకు ఎగుమతికి లారీల కొరత రైతులను తీవ్ర ఇబ్బందుల ను కలిగిస్తుంది. లారీల కొరతతో మండలంలో కొనుగోలు చేసిన బస్తాలు 15 రోజులుగా ఎగుమతి కాకుండా నిలిచిపోయాయి.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు చేసిన



మిగతా 2 లో...

## గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీని గుర్తించండి





(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవడం లేదని, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలతో ఏర్పాటు చేసే సమావేశాలకు సొసైటీని ఆహ్వానించకపోవడం, జేఏసీ లో తమను భాగస్వామ్యం చేయకపోడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి మేము వ్యతిరేకం కాదని, తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని పలు మార్లు అడిగినప్పటికీ స్థలం ఇవ్వలేదని,సొసైటీ నిబంధన ప్రకారం స్థలం కేటాయిస్తే అందుకు ప్రభుత్వం నిర్ణయించిన నామినల్ ధర చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని కూడా గత ప్రభుత్వానికి పలు మార్లు తెలియజేయడం జరిగిందని,అయినా అప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించి న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలిస్తాం సొసైటీలన్ని ఏకం కావాలి.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి చిత్తశుద్దతో ప్రయత్నం చేస్తుందని, ఇందుకోసం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలన్ని ఏకతాటిపైకి రావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, అన్ని సొసైటీలు కలిసి జేఏసీగా ఏర్పడి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తయారు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మొక్కజొన్న ఎగుమతికి లారీల కొరత



(మొదటి పేజీ తరువాయి...)

మొక్కజొన్న బస్తాలను రవాణా చేయడానికి లారీలు లభించకపోవడంతో అవి కొనుగోలు కేంద్రాల వద్ద నే ములుగుతున్నాయి. ఒకవైపు వాతావరణ భయంతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.కాంటావేసిన బస్తాల వైపు ఎగుమతి ఎప్పుడు అవుతాయా అని ఎదురుచూస్తున్నారు. లారీల కొరత విపరీతంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు వర్షం వస్తే తడిసిపోయే ప్రమాదం ఉన్నది. లారీల కొరత సమస్యను త్వరగా పరిష్కరించకపోతే రైతులకు మరింత నష్టాన్ని కలిగిస్తుంది. ఈ రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. మొక్కజొన్న కోసిన తర్వాత వాటిని పట్టించి ఆరబెట్టి ఆ తరువాత కొనుగోలు చేసిన బస్తాలు తరలించడానికి ఇప్పటికీ దగ్గర దగ్గర 30 రోజులు కావస్తుంది. అయినా సరే రైతులపై అధికారులు స్పందించి కనికరం చూపట్లేదు అంటూ ఆందోళన చెందుతున్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు ఎవరూ కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు .జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సిఈఓ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి వివరించారు. గత సమీక్ష సమావేశం నాటికి జిల్లాలో మ్యాపింగ్ శాతం 36 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 42 శాతానికి చేరుకుందని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రతిరోజూ ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు.ఉదయం, సాయంత్రం సమయాల్లో మరింత విస్తృతంగా ఫీల్డ్ స్థాయిలో పనులు నిర్వహిస్తున్నామని, రాబోయే 15 రోజుల్లో కనీసం 50 శాతం మ్యాపింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ




వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి



రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళ్ళుటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్లీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు రావటం లేదని, పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి.నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూ రు చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎన్యూమరేట్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అత్యంత కీలకమైన జనగణన 2027 హౌస్ లిస్టింగ్ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభం అయిందని, ఇంటికి వచ్చే ఎన్యూమరేట్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు.వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సెన్సస్–2027 జనగణన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలు సహా పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్న జనాభా వివరాలు, కుటుంబ గణాంకాల నమోదు విధానాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు, వార్డ్ అధికారులు నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియపై వివరణ తీసుకొని పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటి సమాచారం సరైన రీతిలో నమోదు చేయడంతో పాటు ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జనగణన 2027 హౌస్ లిస్టింగ్ కార్యక్రమం సోమవారం ప్రారంభం అయిందని, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి ప్రజల నుంచి వివరాలు సేకరిస్తారని, ఈ ప్రక్రియకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.జనగణన ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు మూలాధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.జనాభా, కుటుంబాల సామాజిక ఆర్థిక పరిస్థితులు,విద్య, ఉపాధి, నివాస సదుపాయాలు, మౌళిక వసతులు, తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి రావడం ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించేందుకు ప్రభుత్వంకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు.జనగణనలో సేకరించే ప్రతి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, వ్యక్తిగత వివరాలను ఇతర అవసరాలకు వినియోగించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సరైన సమాచారాన్ని అందించడం ద్వారా దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మన సమాచారం – మన భవిష్యత్తు అనే భావనతో ప్రతి పౌరుడు జనగణనలో చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దేశ ప్రగతికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, సమగ్ర గణాంకాల ఆధారంగానే అభివృద్ధి కార్యాచరణలు సమర్ధవంతంగా అమలవుతాయని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జనగణన ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలని, గ్రామ పంచాయతీలు,మండలాలు,మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యాసంస్థలు,స్వయం సహాయక సంఘాలు,యువజన సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.జనగణన సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఇంటింటికి వెళ్లే సమయంలో అధికారిక గుర్తింపు కార్డులు ధరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే సమయంలో ప్రజలు అడిగే సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని, సమాచార సేకరణలో పారదర్శకత పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, తహసీల్దారు అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, గ్రామ సర్పంచ్ బూదె పుష్పవతి ఉపేందర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పాకలపాటి రమణ



**రఘునాథపాలెం ,ప్రజా జ్యోతి :** ఆశా వర్కర్ల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ, పట్టణ ఆరోగ్య వ్యవస్థలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల పారితోషికాలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500 పారితోషికాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి ఎరియర్స్, 2022 నుండి 2025 వరకు లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. ఎగ్జామ్ డ్యూటీలకు అదనపు పారితోషికం నిర్ణయించాలని, 50 లక్షల ఇన్సూరెన్స్, 50 వేల మట్టి ఖర్చులపై జి.ఓలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎ.ఎన్.ఎం., జి.ఎన్.ఎం. ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు ప్రకటించాలని, ప్రసూతి సెలవులపై ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. పారితోషికం లేని పనులు చేయించకుండా పనిభారం తగ్గించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విజయ, కమల, సుధారాణి, రమణ, రమ్య, సావిత్రి, రూపా తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై చర్యలేవి

- బీజేపీ తీరుపై డిసిసి అధ్యక్షులు ఫైర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కు మారుడు బండి భగీరత విషయంలో ఎందుకు స్పందించడం లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్నించారు. ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరత పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలి అని అన్నారు. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా అని అన్నారు. బీజేపీ పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కు నీతి,నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలి అని సవాల్ విసిరారు. బీజేపీ దేశం కోసం,ధర్మం కోసం చేసే రాజకీయాలు ఈ విషయంలో నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు.

## లేబర్ కోడ్ రద్దుకై మరో పోరాటం సిద్ధం

- కేంద్ర ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం ఆగదు
- సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్



**బోనకల్, మే 11(ప్రజా జ్యోతి ):** కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం గద్ద దిగే వరకు పోరాటం ఆగదని, నాలుగు లేబర్ కోళ్ల రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ అన్నారు. స్థానిక బోనకల్ మండల కేంద్రంలో సోమవారం లేబర్ కోడ్ ఇది విధానాల పత్రాలను దహనం దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... భారత దేశం కార్మిక వర్గంపై నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చి హక్కులను హరించే పద్ధతుల్లో వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధాన లను కార్మిక వర్గం పసిగట్టి పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. నాలుగు లేబర్ కోల్డ్ అమలు అయితే పని గంటలు పెరుగుతాయని, చాలీచాలని జీతాలు సరిపుచ్చుకోవాలని, పారిశ్రామిక సంబంధాలు హక్కులను కోల్పోతామని, పరిశ్రమలు పనిచేసే కార్మికులందరూ కట్టు బానిసలాగా తయారవుతారని, అన్ని విధానాలకు నాలుగు లేబర్ కోల్డ్ ను కార్మికులు వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోయినపల్లి వీరబాబు, బిల్డింగ్ రంగం మండల అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా(బుజ్జి మేస్త్రి), భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం గోవర్ధన్, బిల్డింగ్ రంగనాయకులు ఎస్కే మీర సాహెబ్, గుంటి శీను, పరసగాని శీను, గోపి, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేవైసీ పేరుతో కూలీల కుదింపుకు కుట్ర

- ఉపాధీ కూలీల ఈకేవైసీ గడువు పెంచాలి.
- కే నాగేశ్వరరావు.

**కారేపల్లి, మే 11, ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధీ కూలీలకు కేవైసీ పేరుతో కూలీల సంఖ్య కుదింపుకు కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారంలో ఉపాధి పని ప్రాంతాన్ని వ్యకాస నాయకులు సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఈసందర్భంగా వ్యకాస నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధీ కూలీలు తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గడవు 11వ తేదితో ముగిసిందన్నారు. ఈ కేవైసీ ప్రాధాన్యత తెలియక చాలా మంది కూలీలు కేవైసీ చేయించుకేలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవైసీ చేయించుకోని వారి సంఖ్య 3 లక్షల పైగా ఉందన్నారు. వారందరు నష్టపోయే ప్రమాదం ఉంది ప్రభుత్వం కేవైసీ గడువు పెంచటంతో పాటు కేవైసీ ప్రాధాన్యతనపై చైతన్యం చేయాలన్నారు. రోజు వారి కూలీ రూ.307 ఇవాల్సి ఉండగా ప్రస్తుతం రూ.150 కూడా పడటం లేదన్నారు. పని ప్రదేశాలలో టెంట్, నీరు, మెడికల్ కిట్స్ కల్పించటం లేదన్నారు. కూలీలకు ప్రమాధ భీమా కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్లతో ఈనెల 15న గ్రామీణ బంద్ లో భాగంగా ఉపాధి బంద్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధీ కూలీలు హక్కులు, పని దినాలు, కూలి పెరగాలంటే పోరాటాలకు మద్దతు తెల్పాలని కోరారు. ఈసంధర్భంగా కరపత్రాలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కే.ఉమావతి, వ్యకాస నాయకుల పీ.నాగేశ్వరరావు, గోపాలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ కూతవేటు దూరంలో కుప్పకూలిన డివైడర్

- ప్రమాదపు అంచున ప్రయాణికులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలోని అత్యంత కీలకమైన,నిత్యం రద్దీగా ఉండే కలెక్టరేట్ ప్రధాన రహదారిలో రెడ్ చిల్లి రెస్టారెంట్ వద్ద రోడ్డు డివైడర్ కుప్పకూలి రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిపాలన యంత్రాంగం నివసించే కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే ఈ దుస్థితి నెలకొనడం గమనార్హం. ప్రమాదకరంగా మారిన రహదారిరోడ్డు మధ్యలో మొక్కలు నాటేందుకు నిర్మించిన ఈ డివైడర్ ప్రస్తుతం పూర్తిగా ధ్వంసమై రహదారిపైకి విరిగిపడింది.దీని వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు, ముఖ్యంగా వాహనదారులు ఈ శిథిలాలను గమనించలేక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అధికారుల నిర్లక్ష్యమే కారణమాఈ ఘటనపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఆర్ అండ్ బి శాఖ రహదారుల నిర్వహణ బాధ్యత ఉన్న అధికారులు డివైడర్ కూలిపోయినా కనీసం మరమ్మతులు చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.కలెక్టరేట్ వంటి అత్యంత ముఖ్యమైన ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉంటే,ఇక సామాన్య ప్రజలు తిరిగే అంతర్గత రహదారుల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు అని స్థానికులు వాపోతున్నారు.నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో చిన్నపాటి అజాగ్రత్త జరిగినా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.తక్షణ చర్యలకు డిమాండ్ ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు రోజూ ఇదే రహదారి గుండా ప్రయాణిస్తున్నా,ఈ సమస్య అధికారులకు కంటికి కనిపించకపోవడం విచారకరం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,కూలిపోయిన డివైడర్ శిథిలాలను వెంటనే తొలగించాలి. యుద్ధ ప్రాతిపదికన కొత్త డివైడర్ నిర్మించి, మొక్కలు నాటాలి.ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కల్లూరు గూడెంలో వేగంగా జరుగుతున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులు

- ఖమ్మం జిల్లాలోనే తొలి పామాయిల్ ఫ్యాక్టరీ



**వేంసూరు మే 11 ప్రజాజ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని తొలి పామాయిల్ ఫ్యాక్టరీ కావడం దీని విశిష్టత. వరి పంటలకు బదులు వాణిజ్య పంటలైన పామాయిల్ పంటలను సాగు చేయాలని తెలంగాణ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్న దృష్ట్యా రైతులకు మరింత అందుబాటులో ఉండేందుకు ఈ ఫ్యాక్టరీని మంత్రి తుమ్మల నాగేశ్వరావు దూర దృష్టితో కల్లూరు గూడెంలో నిర్మించ తలపెట్టినారు. ఇక్కడ నిర్మించే ఈ ఫ్యాక్టరీ ఖమ్మం జిల్లాలోని సుమారు 40,000 ఎకరాల్లో పామాయిల్ పండించే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ నిర్మించే ఈ ఫ్యాక్టరీ తొలుత గంటకు 15 టన్నుల కెపాసిటీతో ప్రారంభం అయ్యి క్రమేపి గంటకు 60 టన్నుల కెపాసిటీగా విస్తరించనున్నది. మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లిని తాను జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పురిటి గడ్డను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తుమ్మల పలు మార్లు బహిరంగంగా ప్రస్తావిస్తూ ఉంటారు. మంత్రి తుమ్మల మంత్రి పదవి చేపట్టి 40 సంవత్సరాలు అయిన సందర్భంగా వేంసూరు మండల ప్రజలు తుమ్మలకు అభినందనలు తెలియజేసారు ఈ ఫ్యాక్టరీని 2025 మే 30వ తేదీన మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు.

## రామన్నపాలెం సర్పంచ్ భర్త వరప్రసాద్‌ను పరామర్శించిన సండ్ర వెంకట వీరయ్య



**వేంసూరు మే 11 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామ సర్పంచ్ శ్రీమతి జంజునూరి కృష్ణకుమారి భర్త వరప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి కిందపడడంతో కుడి కాలికి తీవ్ర గాయమైంది. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయనకు శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వరప్రసాద్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజమే కథలకు పునాది

- **గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకరోజు కథా కార్యశాల**



**సత్తుపల్లి మే11(ప్రజా జ్యోతి)** విద్యార్థి దశనుండి సమాజాన్ని నిశితంగా పరిశీలించినట్లయితే కథాలకు అవసరమైన అనేక అంశాలు మనకు కనిపిస్తాయని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె సోందు అన్నారు. ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఒకరోజు కథా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కథారచనలోని వివిధ రకాలను, రాసేవిధానాన్ని తెలుసుకోవడానికి, ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి మాట్లాడుతూ కథ ప్రారంభం విస్తరణ ముగింపులలో జాగ్రత్త అవసరమని తెలిపారు. గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులను సాహిత్యం పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఒకరోజు కథా కార్యశాల నిర్వహించినట్లు తెలిపారు. బాల సాహితీ వేత్త బొల్లేపల్లి మధుసూదన రాజు కథా రచనలో తీసుకోవలసిన జాగ్రత్తలను సోదాహరణంగా వివరించారు. కథా వస్తువు, కథలోని పాత్రలు, సంభాషణలు, కథ నిడివి తదితర అంశాలను తెలియచేసారు. సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు విద్యార్థులు రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిక్యాతండలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ, గ్రామదేవతల ప్రతిష్ట



**కారేపల్లి, మే 11,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం అప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధి బీక్యా తండా గ్రామంలో సోమవారం రామాలయ ధ్వజస్తంభం, గ్రామదేవతల ప్రతిష్ట ఉత్సవాలు గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్, వాంకుడోత్ రాములు ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక చండీ, రుద్ర హోమాలు, మహాలక్ష్మి హోమాలు, సువాసీనులచే సహస్ర కుంక మార్చిన, జలాధివాస, క్షీరాదివాస, ధాన్యాదివాస, పుష్పాదివాస, సయ్యాధివాసా, కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు బి. వాసుదేవ శర్మ, బి. భరద్వాజ శర్మ, ఎన్ నాగేంద్ర శర్మ, రోహిత్ శర్మల తోపాటు పలువురు పూజారులు ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని అజ్మీర వీరన్న, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రారంభించారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న గద్దల శ్రీను అరెస్ట్




**సత్తుపల్లి మే11(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చే ఉచిత ఇసుకను ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన గద్దల శ్రీను అనే వ్యక్తి దారి మళ్ళించి, తనకు ఉన్న లారీల ద్వారా అట్టి ఉచిత ఇసుకను కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుండి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సరిహద్దు సత్తుపల్లి మరియు గ్రామాలకు తీసుకొని వచ్చి తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చట్టాలకు వ్యతిరేకంగా ఆర్గనైజడ్ పద్ధతిలో అతని తమ్ముడు గద్దల శివ, డ్రైవర్ లతో ఒక ఆర్గనైజ్డ్ గా ఒక పన్నాగం ప్రకారం అక్రమ ఇసుక దందా చేస్తూ , తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తుండడంతో, ఇతని పలుమార్లు పట్టుకొని ఇప్పటివరకు ఐదు కేసులు నమోదు చేసినారు. అయినా ఇతను పద్ధతి మార్చుకోకుండా తేది 21 ఏప్రిల్ 2026న తన యొక్క ఏపీ 39 టి యు 7377 లారీలో కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ యందు ఇసుకను లోడ్ చేసుకొని అక్రమంగా తన లారీ డ్రైవరు అయిన ఏ3 కువ్వారపు నాగేంద్రబాబు ద్వారా, తన సోదరుడు ఏ1 గద్దల శివ తో కలిసి ఒక క్రెటా కారు నెంబర్ టీఎస్ 05 ఈకే9339 గల దానిపై పైలట్ గా చేస్తూ , సత్తుపల్లి పరిసర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తుండగా , ఎస్ఐ తన సిబ్బంది తో కలిసి ఏ1 గద్దల శివను ఇసుక లారీ తో సహా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి గత నెలలో కేసు నమోదు చేసినారు. ఆ రోజు అక్కడ నుంచి లారీ డ్రైవరు అయిన ఏ3 కువ్వారపు నాగేంద్రబాబు మరియు ఏ2 గద్దల శ్రీను కారు నడుపుకొని పారిపోయినారు. విచారణలో ఏ1 గద్దల శివ, ఏ2 గద్దల శ్రీను , ఏ3 కువ్వారపు నాగేంద్రబాబు ప్రమేయము బయటపడడంతో వారిపై చీటింగ్, ఆర్గనైజేడ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేసినారు. ఆరోజు నుండి నిందితుడు గద్దల శ్రీను బేతుపల్లి గ్రామం, సత్తుపల్లి మండలం తప్పించుకొని తిరుగు చుండగా, నమ్మదగిన సమాచారం తో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ఆదేశాల మేరకు, సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి గారి సూచనలతో పి.ప్రదీప్ ఎస్ ఐ బృంధం విజయవాడ వెళ్ళి అక్కడ ఆటో నగర్ దగ్గరలో గల ద్వారకా లాడ్జి లో ఏ2 ను అరెస్టు చేసి సత్తుపల్లికి తీసుకొని వచ్చి ఆ తర్వాత అతని క్రేటా కారును టీఎస్ 04 ఈ కే 9339 కూడా సీజ్ చేసి నిందితుడిని కోర్టు నందు హాజరు పరిచి మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు సత్తుపల్లి సబ్ జైలు కి తరలించినారు. గతంలో ఈ ఏపీ 39 డబ్ల్యు యం 6512, ఏపీ39 టిబి5679, ఏపీ04 యు బి0396, ఏపీ39 డబ్ల్యూ బి3566, ఏపీ39 టి యు7377 లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేసినందుకు గద్దల శ్రీను మీద గత 8 నెలల్లో మొత్తం ఇప్పటి వరకు 6 కేసులు నమోదయ్యాయి అని పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు వేగంగా చేయాలి

- **జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం**



**చింతకాని మే11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండలం లో మొక్కజొన్న కొనుగోలు చేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని, ఇప్పటి వాతావరణ పరిస్థితిలో రైతులు చాలా ఆందోళనతో ఉన్నారని మండల కాంగ్రెస్ నేతలు నిన్న హైద్రాబాద్ వెళ్ళి ఉప ముఖ్యమంత్రి కి వివరించడం జరిగింది రైతుల ఇబ్బందులు విన్న ఉప ముఖ్యమంత్రి వెంటనే అధికారులకు మొక్కజొన్న కొనుగోలు వేగంగా చేయాలి అని రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ లైన్ లో ఆదేశించారు వారి ఆదేశం మేరకు జిల్లా అధికారులు మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేశారు కొద్ది రోజులలో మొత్తం మొక్కజొన్న పంటను రైతుల నుండి పూర్తిగా కొనుగోలు చేయాలని నిర్ణయం చేశారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యకుడు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కొప్పుల గోవింద రావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, పాతర్ల పాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, ఆలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

- **పేద కుటుంబానికి కొత్త ఆశలు**



**చింతకాని మే11 ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా మత్కేపల్లి గ్రామానికి చెందిన పగడాల వీరబాబు కుటుంబానికి మంజూరైన ఇంద్రమ్మ ఇంటిని నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కంచన్ ద్రౌపతి ముఖ్య అతిథులుగా హాజరై ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కలుగుతోందని పేర్కొన్నారు. ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు వీరబాబు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, బోలికొండ రామారావు, వలమల రామారావు, నర్సింశెట్టి చలమయ్య, సంకెళ్ల నాగేశ్వరరావు, నర్సింశెట్టి కోటేశ్వరరావు, మిరియాల నరసింహారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిలో భాగంగా ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనుల పరిశీలన

- **ఎంపీడీవో సిలార్ సాహెబ్.**
- **ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ చిర్ర నర్సమ్మ**

**తిరుమలాయపాలెం, మే 11 (ప్రజా జ్యోతి)** తిరుమలాయపాలెం మండలం లోని తెట్టెలపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనిలో భాగంగా చేపడుతున్న ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనులను ఎంపీడీవో సిలార్ సాహెబ్ పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, నిర్వహణ తీరును అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గ్రామ సర్పంచ్ చిర్రా నర్సమ్మ , ఉపాధి హామీ సిబ్బంది, ఏపీఓ నరసింహారావు పని స్థలాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు సర్పంచ్ చిర్రా నర్సమ్మ ఆధ్వర్యం లో మజ్జిగ పంపిణీ చేశారు. పనులు



పారదర్శకంగా నిర్వహించి కూలీలకు తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. కూలీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గ్రామ సర్పంచ్ చిర్రా నరసమ్మ ఏపీఓ నరసింహారావు, టెక్నికల్ అసిస్టెంట్ రమాదేవి గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివోఏల నిరవధిక సమ్మెకు సకలజనులు సహకరించండి





**తిరుమలాయపాలెం మే11 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 18 నుండి వివోఏ లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మెకు సహకరించాలని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కు వినతిపత్రం అందించారు. అనంతరం విలేకరులతో వివోఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆర్థిక అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్న వివోఏ ల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటూ పని ఒత్తిడికి గురి చేస్తూ వివోఏ లని కనీసం మహిళలని చూడకుండా సమయపాలన లేకుండా అర్ధరాత్రి వరకు మీటింగ్ లు నిర్వహిస్తూ బీటెక్, డిగ్రీలు, పీజీలు విద్యార్హత ఉన్న అధికారుల లాగా ఆన్లైన్ వర్కులు పురమాయిస్తూ సీసీలు చేయవలసిన పనిని కూడా వివోఏ లతో బలవంతంగా చేపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తున్న వివోఏల కష్టాన్ని కొందరు సీసీలు తమ కష్టంగా చెప్పుకొని లబ్ది పొందుతున్నారని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లా కష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే వివోఏ లా పని భారాన్ని తగ్గించి వెంటనే తమకు 20వేల వేతనంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి ఇన్సూరెన్స్ వివోఏ లా వయో వృద్ధులకు పెన్షన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని సమ్మెకు పోలీసులు సహకరించాలని వారి కోరారు. సమ్మె నోటీసు అందించిన వారిలో వివోఏ లు అధ్యక్షురాలు వేల్పుల సుశీల, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా, గౌరవ అధ్యక్షురాలు పోలూరి విజయలక్ష్మి, కోశాధికారి పోలిశెట్టి అరుణ, కార్య నిర్వహణ సాయకరాకులు బొడ్డు కుసుమ, మేకల కృష్ణవేణి, గడ్డి కొప్పుల ఉష జి.విజయ, సామినేని కరుణ, నాగమణి, తాళ్లపల్లి నరేష్, మహంకాళి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## దయాకర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మడి



**కారేపల్లి, మే 11, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు, మంత్రి ఖమ్మం కార్యాలయ ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి విదేశీ ఉగాండా పర్యటనను ముగించుకొని ఖమ్మం చేరుకున్న సందర్భంగా సింగరేణి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో సోమవారం దయాకర్ రెడ్డిని కలిసి , శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొగర శ్రీను,బిందె రమేష్,జర్పుల ధోనీ,ఇమ్మడి సీతారాములు,ఇదిగాని ఉపేందర్,మలీదు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- అజారుద్దీన్ ని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్



**సత్తుపల్లి మే11(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ ఎలక్షన్లో గెలుపొందిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ రెహానా కమల్ సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ మంత్రి మాజీ క్రికెటర్, మహమ్మద్ అజారుద్దీన్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి అభివృద్ధికి మైనారిటీ సంక్షేమ శాఖ నుండి నిధులు కావాలని, షాది ఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అభివృద్ధికి మీ సహాయ,సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆయనకు వివరించారు. తెలియజేసిన సమస్యలను సానుకూలంగా స్పందించి, అభివృద్ధికి కచ్చితంగా తోడ్పడతానని హామీ ఇచ్చారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని మే11 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మొక్కజొన్న కొనుగోళ్లు 200 మెట్రిక్ టన్నులు పరిమితి ఎత్తి వేయాలని, కాటాలు వేసిన మొక్కజొన్న పంటను లారీల ద్వారా గోదాములకు తరలించాలని కోరుతూ గ్రీవెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన మండల బి.ఆర్.ఎస్ నాయకులు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ తక్షణమే అరెస్టు చేయాలి

- సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడిన కేసులో తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో సీపీఎం ఏదులాపురం మండల కమిటీ సమావేశం మండల నాయకుడు నందిగామ కృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...చట్టం ముందు అందరూ సమానమేనని పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమారుడు తప్పు చేస్తే శిక్షించకపోవడం దుర్మార్గమన్నారు. గతంలో కూడా బండి సాయి భగీరథ్ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ కు పాల్పడటం,భౌతిక దాడులకు పాల్పడటం అందరికీ తెలిసిందేనన్నారు.17 ఏళ్ల బాలికను అత్యాచారం చేయడమే కాకుండా కేసును తప్పుదోవ పట్టించేందుకు హనీ ట్రాప్ అని తిరిగి యువతిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం హేయమైన చర్య అన్నారు.అధికారాన్ని ఉపయోగించుకొని బీజెపి అగ్ర నాయకుల కుమారులు ఇలాంటి దృశ్చర్యలకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలు అని తెలిపారు.బిజెపి రేపిస్టులకు సత్కారాలు చేయడం, అత్యాచారాలు చేసిన వారిని ఊరేగించడం బీజేపీ పాలిత రాష్ట్రల్లో ఎన్నో చూసామని మహిళల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపిని మహిళలందరూ చీత్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు పార్లమెంట్లో వీగిపోతే మహిళా బిల్ అని మొసలి కన్నీరు కార్చిన నటుడు మోడీ అని ఇప్పటికైనా మహిళలంతా ఐక్యమై బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, నాయకులు పెండ్యాల సుమతి,తోట పెద్ద వెంకట రెడ్డి,ధనియాకుల రామయ్య,ఏటుకూరి ప్రసాదరావు, చామకూరి రవీందర్,పెంట్యాల నాగేశ్వరరావు,దుండగల వెంకటేశ్వర్లు,అర్వపల్లి శ్రీనివాస్, మల్లె బోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన సర్పంచ్ మేదరి టోనీ



**కారేపల్లి, మే 11, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ నందు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో లో భాగంగా నేడు సోమవారం మే 11 వ తారీకు నుంచి 25వ తారీకు వరకు 15 రోజుల సమ్మర్ క్యాంపు ని స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ ) సోమవారం మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ, మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు లు మాట్లాడుతూ ఈ క్యాంపు నందు 15 రోజులు ఆటలు ,డాన్సులు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు నైపుణ్యం గల టీచర్ల చే నేర్పించడం జరుగుతుందనీ, కావునా ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి , వార్డు మెంబర్ రావుల రాజశేఖర్, స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ్ , స్కూల్ విద్యాపకులు, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్‌కు వివోఏ ల వినతి

- సమస్యల పరిష్కారానికి మద్దతు కోరుతూ ఘన సన్మానం



**తిరుమలాయపాలెం, మే 11 (ప్రజా జ్యోతి )** తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల అశోక్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వి.ఓ.ఏ (VOA)ల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. వి.ఓ.ఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల నేతృత్వంలో నాయకులు అశోక్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వి.ఓ.ఏలు తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18వ తేదీ నుండి చేపట్టబోయే ధర్నాకు సహకరించాలని, అలాగే తమ డిమాండ్లను ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. తమకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత మరియు అదనపు పనిభారం తగ్గించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. దీనిపై అశోక్ సానుకూలంగా స్పందిస్తూ, వి.ఓ.ఏల సమస్యలను పార్టీ పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, నాయకులు పోలిశెట్టి అరుణ, మేకల కృష్ణవేణి, సామినేని కరుణ, పోలెబోయిన నాగమణి, గడ్డి కొప్పుల ఉష, బొడ్డు కుసుమ, మహంకాళి ప్రసాద్, తాళ్లపల్లి నరేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

- పేద కుటుంబంలో వెలుగులు



**చింతకాని మే11 ప్రజాజ్యోతి :**తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నాగులవంచ గ్రామానికి చెందిన షేక్ జన్ సాహెబ్ కుటుంబానికి మంజూరైన ఇంద్రమ్మ ఇంటిని నేడు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంభం వీరభద్రం కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ముఖ్య అతిథులుగా హాజరై ఇంటిని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కలుగుతోందని పేర్కొన్నారు.ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల కు షేక్ జాన్ సాహెబ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెడుతున్న సదుపాయాలను సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని రావులపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి అన్నారు విద్యా వారోత్సవాల భాగంగా సోమవారం రామన్నపాలెం జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ పాఠశాల సిబ్బందితో బడి బాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ గౌరవ ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా అనేక సదుపాయాలను కల్పిస్తుందని ఉదయం అల్పాహారం దగ్గర నుండి మధ్యాహ్నం భోజనం వరకు నాణ్యమైన భోజన అల్పాహార సదుపాయాల్ని కల్పిస్తుందని రామన్నపాలెం పరిసర ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ అందిస్తున్న మెరుగైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జయరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటిన చెట్లకు నీరు పోద్దాం

- ప్రముఖ సంఘ సేవకులు బి ఎర్నస్ట్ పాల్

**మధిర ప్రజా జ్యోతి** మొక్కలు ఎవరు నాటినా అవి ఎండి పోకుండా చెట్టుకు బకెట్ నీరుపోయాలి అని ప్రముఖ సంఘ సేవకులు క్రైస్ట్ గాస్పెల్ మిషనరీ (బోనకల్ )నిర్వాహకులు ఖమ్మం ఓ సి సి యూనిట్ నిర్వాహకులు బి ఎర్నస్ట్ పాల్ అన్నారు. సోమవారం సాయంత్రం మధిర టౌన్ ఆర్ సి ఎమ్ చర్చ్ మీటింగ్ హల్ నందు ఓ సి సి ట్రైనింగ్ (వ్యక్తిత్వ వికాసం సమ్మర్ కోచింగ్ పిల్లలకు) యూనిట్ ఖమ్మం తరపున ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆర్ సి ఎమ్ చర్చ్ ప్రాంగణంలో ఉన్న మొక్కలకు మధిర మండలం పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీతో కలసి చెట్లకు నీరు పొసే కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి ఎండిపోకుండా నీరు పోయాలి అని మానవ మనుగడకు చెట్లు ఎంతో ఉపయోగం అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో పాస్టర్ జీవరత్నం బాబు రావు రూబెన్ సుధాకర్ పీడీ దానెలు జాషువా తదితరులు స్టీఫన్ రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాల ప్రారంభం

**మధిర ప్రజా జ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో సోమవారం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెండో వార్డ్ కౌన్సిలర్ శ్రీ రమణ రాథోడ్ మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.రవీంద్రారెడ్డి సభాధ్యక్షులు గా వ్యవహరించారు.మొదటగా అతిథులు మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారం రోజుల పాటు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. తదుపరి జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సభాధ్యక్షులు డా.ఎం. రవీంద్రారెడ్డి తాను స్వయంగా రచించిన కంపెండియం ఆన్ ఆన్లైన్ ఈ రిసోర్స్ ఫర్ స్టూడెంట్స్ అండ్ స్టాఫ్ , తెలంగాణ చరిత్ర మరియు సంస్కృతి, భారత దేశ చరిత్ర ( ప్రాచీన కాలం నుండి క్రీ శ 700 ) పుస్తకాలను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రమ ణ రాథోడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో జ్ఞాన వికాసానికి దోహదపడతాయని అన్నారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుత అడ్మిషన్ ప్రక్రియలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కళాశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా ప్రెస్ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, డిజిటల్ విద్యా వనరులను విద్యార్థులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాలను రచించినట్లు తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో చరిత్ర, సంస్కృతి, సాంకేతిక విద్యపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, విద్యార్థులు దోస్త్ ద్వారా నమోదు చేసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల సమగ్ర అభివృద్ధికి అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు లు డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, డా. వి. నాగరాజు, డా. కె. రామకృష్ణ, ఎం. హారిక, ఎస్ జ్యోతి, పి,మాధురి, పి. శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, పి. లక్ష్మీనారాయణ, కె. వెంకటేష్ తదితరులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పండగ వాతావరణంలో కర్నాటి ప్రమాణ స్వీకారం

- కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయాలి
- సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- మధిర మాజీ శాసన సభ్యులు కొండ బాల కోటేశ్వరరావు
- "కర్నాటి" నాయకులను కార్యకర్తలను ఐక్యంగా కలుపుకొని పనిచేయాలి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ





**బోనకల్ , మే 11 (ప్రజా జ్యోతి):** బోనకల్ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం సోమవారం మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు పండగ వాతావరణం లో జరిగింది.బోనకల్ మండలంలో కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నూతన మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు పని చేయాలని సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని మధిర మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు అన్నారు. కర్నాటి రామకోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఐక్యంగా కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాలు నందు సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా నియమితులైన కర్నాటి రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం పండగ వాతావరణం లో జరిగింది. ఈ సందర్భంగా మధిర క్రాస్ రోడ్డు నుంచి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన కర్నాటి రామకోటేశ్వరరావు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...అఖిలభారత కాంగ్రెస్ పిలుపులో భాగంగా కర్నాటి రామకోటేశ్వరరావుని బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించారని తెలిపారు. రామకోటేశ్వరరావు బోనకల్లు మండలంలో కాంగ్రెస్ అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని సూచించారు. అధికారంలో లేనప్పుడు మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు 14 సంవత్సరాల పాటు బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు కర్నాటి రామకోటేశ్వరరావు అధ్యక్షుడుగా ఉన్న సమయంలో అధికారంలో ఉన్నామని పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బోనకల్లు మండలంలో అన్ని స్థానాలను కాంగ్రెస్ గెలిచే విధంగా రామకోటేశ్వరరావు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు. కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ... కర్నాటి రామకోటేశ్వరరావు పై ఎంతో ఆత్మవిశ్వాసం నమ్మకంతో కాంగ్రెస్ అధ్యక్ష పదవి కట్టబెట్టారని, పదవిలో ఉన్నవారు అనేక కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని ఆ కార్యక్రమాలు విజయవంతంలో కర్నాటి విజయవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో కర్నాటి రామకోటేశ్వరరావు కి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి దక్కిందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ.. బోనకల్ మండలంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంగా పని చేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని అప్పుడే కాంగ్రెస్ మండలంలో బలమైన పార్టీగా తయారవుతుందన్నారు. ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వంపై కాంగ్రెస్ పై విమర్శలు వచ్చినప్పుడు వాటిని తిప్పికొడుతూ వెంటనే పత్రిక సమావేశం నిర్వహించాలని సూచించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్నాటి రామకోటేశ్వరావు నిత్యం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో కూడా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఎంతో శక్తివంతుడు కావటం వల్లే కర్నాటి రామకోటేశ్వరరావు కి కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి దక్కిందన్నారు. ముందుగా అనేక సంవత్సరాలు పాటు కాంగ్రెస్ మండలాధ్యక్షుడుగా పనిచేసిన గాలి దుర్గారావుని కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కర్నాటి రామకోటేశ్వరరావు తో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కర్నాటిని శాలువాతో కాంగ్రెస్ జిల్లా నాయకత్వం సన్మానించి అభినందనలు తెలిపింది. అనంతరం జిల్లా కమిటీలో నియమితులైన భూక్యా బాలకృష్ణ, గతం బాలరాజులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు భూక్యా బద్రు నాయక్, తుళ్లూరు లక్ష్మీనరసయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కొమ్మగిరి బిక్షమయ్య, మర్రి సురేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొప్పల సౌజన్య, మధిర కాంగ్రెస్ మేళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు తమ్మారపు వెంకటేశ్వర్లు, రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్మారపు బ్రహ్మయ్య, గాంధీ పదం మధిర నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి , కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.